నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

CHANGE OF NAME

★I, MAMIDI HARSHITHA R/o. H.No. 5-59/1, Street Pochammawada, Medipalli Village & Mandal, Jagityal Dist, TS have Changed My Minor Daughter Name' From MAMIDI MANUSRI to MAMIDI DEEPTHI SRI D/o.MAMIDI RAJU
NT-318349

★I, AMBARI NAGAIAH S/o. AMBARI GANGARAJAM R/o. 5-4, Allipur Raikal Mandal Jagityal TS Changed My Name As AMBARI NAGANNA S/o. AMBARI GANGARAJAM
NT-318349

★I, GODIKE NARESH S/o. GODIKE HUSSEN R/o. H.No.2-4-130, Street Subash Road, Korutla Town & Mandal Jagityal Dist TS Changed My Name As GODIKE VIJAY S/o. GODIKE HUSSEN
NT-318349

★I, KOTTOORI SREENIVAS, S/o. RAMULU, R/o. 2-10-379, Jyothi nagar, Karimnagar, TS, Have changed my name as KOTHURI SRINIVAS, S/o. RAMULU
NT-318349

★I, GARNIMETTA ANUPAMA, R/o. H.No. 3-6-190/1, Adarsha Nagar, Near Govt High School Karimnagar TS. have Changed My Name As MULAKALEDU GIRIYAPPA ANUPAMA
NT-318349

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పోలింగ్ కేంద్రం మంజూరైంది..
దూరభారం తగ్గింది

- ఏడుమోటలపల్లికి పోలింగ్ కేంద్రం మంజూరు కావడంతో గ్రామస్తుల హర్షం
- గతంలో పెగడపల్లికి వచ్చి ఓటు వేసే పరిస్థితి

ఏడుమోటలపల్లిలో నూతనంగా ఎన్నికల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ పాఠశాల

పెగడపల్లి, అక్టోబర్ 16: పెగడపల్లి మండలంలోని ఏడుమోటలపల్లికి జనరల్ (అసెంబ్లీ) ఎన్నికలకు సంబంధించి నూతనంగా పోలింగ్ కేంద్రం మంజూరైంది. 500 మంది మహిళా ఓటర్లు, 516 మంది పురుష ఓటర్లు కలిపి మొత్తం 1016 మంది ఓటర్లు ఉన్న ఏడుమోటలపల్లికి ఎన్నికల కమిషన్ నూతనంగా 264 నంబర్‌తో పోలింగ్ స్టేషన్‌ను మంజూరు చేసింది. ఇంత వరకు ఇక్కడ పోలింగ్ కేంద్రం లేకపోవడం వల్ల ఓటర్లందరూ పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేయగా, నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు వల్ల గ్రామస్తు లకు ఇబ్బందులు తొలగిపోయాయి. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతోపాటు, ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

మంత్రి ఈశ్వర్, కలెక్టర్‌కు గ్రామస్తుల కృతజ్ఞతలు

ఏడుమోటపల్లికి నూతనంగా జనరల్ ఎలక్షన్‌కు సంబంధించి పోలింగ్ స్టేషన్ మంజూరు చేయించడంపై మంత్రి కొప్పుల ఈశ్వర్, కలెక్టర్ యాస్మిన్ బాషాకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతవరకు ఇక్కడ పోలింగ్ కేంద్రం లేకపోవడం వల్ల 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెగడపల్లి మండల కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చి వెళ్లడం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తేవని పేర్కొన్నారు. స్థానికంగా తమ గ్రామంలోనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల దూర భారం తగ్గి ఇబ్బందులు తొలగిపోతాయని వారు పేర్కొన్నారు.

కారు గుర్తుకే ఓటెయ్యండి

ఏడుమోటలపల్లిలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెగడపల్లి, అక్టోబర్ 16: ఏడుమోటలపల్లి, నం దగిరి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవా రం ఎన్నికల ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను వివరి స్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, బీఆర్ఎస్ ఇన్‌చార్జి నారెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ మాజీ చై ర్మన్ నగావత్ తిరుపతినాయక్, మాజీ సర్పంచ్ ఈరవేని రాజమల్లు, పార్టీ గ్రామ అధ్యక్షులు మాల రవి, తిరుపతి, నాయకులు నగావత్ జీవన్‌నాయ క్, నెల్లి మహిపాల్, తాటికొండ శ్రీనివాస్, మాల శ్రీనివాస్, తౌటు శేఖర్, ఐ రాజేశ్, మాల రాజు, అశోక్, తిరుపతి, షబ్బీర్, వెంకటేశ్, రమేశ్, నరేశ్, జావిద్, లచ్చయ్య, కొండగట్లు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలు

కథలాపూర్ : మాస్ట్రో హై స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

కథలాపూర్, అక్టోబర్ 16: మండలకేంద్రంలోని మాస్ట్రో హైస్కూల్‌లో సోమవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, హెచ్ఎం ఆకుల రంజిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, అక్టోబర్ 16: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమన్, కరస్పాండెంట్ శ్రీనివాస్, చైర్మన్ నర్సింహులు, వైస్ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాయికల్ : జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థులు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

మంత్రి కొప్పులను భారీ మెజార్టీతో
గెలిపించాలి

- పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత
- పెగడపల్లిలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం.. హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

పెగడపల్లి, అక్టోబర్ 16: మండల కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు, ఎంపీపీ గోళి శోభ-సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, విండో చైర్మన్లు కర్ర భాస్కర్‌రెడ్డి, మంత్రి వేణుగోపాల్, మార్కెట్ వైస్‌చైర్మన్ రాజు ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, యూత్ అధ్యక్షుడు సొల్లేటి సంతోష్, మహిళా అధ్యక్షురాలు సుంకరి మమత, అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం, స్థానిక సర్పంచ్ మేర్గు శ్రీనివాస్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, రవీందర్, నాయకులు మాదారపు కరుణాకర్‌రావు, తోట మోహన్‌రెడ్డి, బొమ్మెన స్వామి, తిర్మాణి నర్సింహారెడ్డి, నాగుల రాజశేఖర్‌గౌడ్, తోడేటి లోకేశ్, నలువాల లక్ష్మణ్, పెద్ది రమేశ్, బోగ లక్ష్మీనారాయణ, బత్తుల ప్రదీప్, తిరుపతి, విజయ్‌యాదవ్, సాగర్, శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు రహీం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

పథకాలను వివరించాలి..
లక్ష్మీ నర్సింహారావును గెలిపించాలి

మేడిపల్లి, అక్టోబర్ 16: కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీటీసీ మకిలి దాస్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో యూత్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ మకిలి దాస్ మాట్లాడుతూ, యూత్ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలో తెలిపిన పథకాల గురించి వివరించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దేశవేని కృష్ణ, నాయకులు తోపారపు అర్జున్, చారి, ప్రభు, కరుణాకర్, తునికి శంకర్, జనార్దన్‌రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన

పూజలు చేస్తున్న బాపురెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీ

కథలాపూర్, అక్టోబర్ 16: రాజారాంతండా గ్రామలో శ్రీ జగదాంబ-సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, సర్పంచ్ లవుడ్యా సరిత, రవీందర్, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, అర్చకులు సీత రామాచార్యులు, వెంకటేశ్‌చారి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

చీరలు, టవల్స్ పట్టివేత

రాయికల్, అక్టోబర్ 16: బోర్నపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద సోమవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా చీరలు, టవల్స్ పట్టుకున్నట్టు రాయికల్ ఎస్ఐ అజయ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నుంచి నిర్మల్ జిల్లా, కడెం మండలానికి మారుతి సుజుకీ, ఓమ్నీ వాహనంలో తీసుకెళ్తున్న 305 చీరలు, 118 టవల్స్ పట్టుకొని తదుపరి చర్యల నిమిత్తం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌కి అప్పగించినట్లు అయన తెలిపారు.